
# రేటాఫ్ ఇంటరెస్ట్

పెనుమాక నాగేశ్వరరావు



పాత రోజుల్లో ఫోన్ చేయగానే 'ఎలా వున్నారు?' అని మొదటి ప్రశ్నగా ప్రారంభించి ఆనక మిగిలిన విషయాలు విశేషాలు మాట్లాడుకునేవాళ్లు. సెల్‌ఫోను వచ్చాక 'ఎలా వున్నావ్' అనే ప్రశ్న మర్చిపోయి 'ఎక్కడున్నావ్' అని అడగడంతో ఆరంభిస్తున్నారు సంభాషణ. ఉభయకుశలోపరి ఉభయులకూ అంత ముఖ్యమైన విషయం కాకుండా పోయింది.

ధర్మరాజు నాకు ఎక్కడ తారసపడినా ''మీ బ్యాంకులో డిపాజిట్ల మీద రేటాఫ్ ఇంటరెస్ట్ ఏమైనా పెంచారా'' అనేది మొదటి ప్రశ్న. ఆనక ఆర్థిక ఇబ్బందులు, పెరిగే ధరలు, పెరగని వడ్డీరేటు, చాలని పింఛన్లు వగైరా వగైరా. అలా అడగడం తప్పని కాదు కానీ కన్పించిన ప్రతిసారీ, అదీ వరుసగా వారం రోజులు తటస్థపడితే ప్రతిరోజూ అదే ప్రశ్న అడగడం, బ్యాంకుకు వచ్చిన ప్రతిసారీ అదీ సందేహాన్ని తెలియపర్చడం నాకు అసహజంగా అనిపిస్తుంది, అసహనం కలిగిస్తుంది.



అయినా పాఠక దేవుళ్లు, ఓటరు దేవుళ్లు, కస్టమర్ దేవుళ్లు అని మనుషుల్ని ఏకంగా దేవుళ్లని చేసేశారు. అవసరాలు తీర్చుకోవటం, అక్కరలు గడుపుకోవటంలో ఆరితేరిన నేర్పరులు. అందుకే 'సహనమేవ జయతే' అని మనసులోనే అనుకుని, ఆయనకు సమాధానం చెప్పటం అలవరచుకున్నాను. నేను చేసే ఉద్యోగానికి కేవలం ఉద్యోగి లక్షణాలే కాక వ్యాపారస్తుడి లక్షణాలు కూడా మేళవించి ఉండాలని నా వ్యక్తిగత అభిప్రాయం.

ధర్మరాజు నాకు బంధవూ కాదు, మిత్రుడూ కాదు. కేవలం పరిచయస్థుడు. ఉద్యోగరీత్యా మా బ్యాంకు ఖాతాదారుడు. మా ఇద్దరి సంబంధం అంతే. వచ్చినప్పుడల్లా వడ్డీరేట్ల వివరాలు ఆయన అడగటం, తగిన రీతిలో నేను సమాధానం చెప్పటం ఓ రివాజుగా మారింది.

అసలుకంటె వడ్డీ ముద్దు అని సామెత. నిజానికి ఈ సామెత పిల్లలకు, పిల్లల పిల్లలకు సంబంధించిందే అయినా డబ్బుల విషయంలో కూడా పాపం ఈ సూత్రానికి ప్రాధాన్యాన్నిచ్చే చాలామంది అమాయకులు, ఆశాపరులు ఎక్కువ వడ్డీ వస్తుందని, ఎవరికిబడితే వారికి, ఎక్కడ పడితే అక్కడ డబ్బు మదుపు చేయడం, వడ్డీతో పాటు అసలు కూడా పోగొట్టుకుని కుమిలిపోవడం, ఆత్మహత్యలు చేసుకోవడం చేస్తున్నారు. ఇలాంటి వారికి ఎర వేసి ఎక్కువ మొత్తాల్లో డబ్బు పోగేసుకుని, పారిపోయే వారి సంఖ్య రానురానూ పెరిగిపోతున్నది.

పాపం ధర్మరాజుని ప్రత్యేకంగా ప్రస్థావిస్తున్నానుగాని చాలామంది ఈ ప్రశ్న వేస్తూనే వుంటారు. ప్రజలు దాచుకునే డబ్బుల మీద బ్యాంకువారు ఇచ్చే వడ్డీరేట్లు, ప్రజలకు బ్యాంకులు ఇచ్చే ఋణాల మీద వసూలు చేసే వడ్డీరేట్లు... ఉద్యోగ వేళలన్నీ వీటితోనే ముడిపడి వుండటంతో, ఆ సమయం అంతా ఖర్చులు, జమలు, లాభాలు, నష్టాలు, అసలు, వడ్డీ, వాయిదా సొమ్ములు

వగైరాల్తో గడిచిపోతుంది. నాకు తెలిసిన రేటాఫ్ ఇంటరెస్ట్ అదే. కానీ మరో ఉద్యోగం చేస్తున్న నా మిత్రుడు వెంకట్రావ్ చెప్పిన రేటాఫ్ ఇంటరెస్ట్ విని విస్మయం చెందాను.

వెంకట్రావ్ చేస్తున్న ఉద్యోగం ఆషామాషీది కాదు. అసలు ఆ ఆఫీసు పేరు చెబితే చాలు అక్కడ పని చేసే వారంతా లంచావతారులే అని జనం అనుకునే పరిస్థితి. వెంకట్రావ్ లంచాలు తీసుకుంటాడో, లేదో నాకు తెలియదు. ఆయన్తో పూర్తి చేయించుకోవాల్సిన పని నాకు తటస్థ పడలేదు. కాకపోతే అతనూ ఆ ఆఫీసులోనే చేస్తుండటంతో అందర్లో అతిగాడొకడుగా లంచగొండి అనే ముద్ర పడింది. ఈత చెట్టు కింద కూర్చుని పాలు తాగినా ఎవరూ నమ్మరనేది మరో కోణం.

ఓ శుభముహూర్తాన మా బావమరిదికి ఆ ఆఫీసులో ఓ పని పూర్తి చేయించుకోవాల్సి వచ్చింది. అధికారికంగా అతడి పని కావటానికి కావలసిన కాగితాలు, కాగితాల్లో కావలసిన వివరాలు, వివరాల మీద సంతకాలు అన్నీ వున్నాయ్. కాకపోతే ఆ కాగితాల కింద కరెన్సీ కాగితాలు లేవు. అవిపెట్టే నేర్పూ లేదు, స్థోమతా లేదు. ఆ పని చేయించుకోవటానిక్కావలసిన అర్హతలన్నీ వున్నాయ్. అదృష్టం కావాలి. కాదు కాదు కొనుక్కోవాలి.

వెంకట్రావ్ నాకు మిత్రుడనీ విషయం తెలిసిన మా బావమరిది నన్ను మధ్యవర్తిగా వెంకట్రావు దగ్గరకు రమ్మని అడగటం, నేను అంగీకరించటం, ఇద్దరం కలిసి వెళ్లడం, వెళ్లిన పని ఆయనకు వినిపించటం అన్నీ అయినై.

కాగితాలన్నీ చూశాడు. అన్నీ సక్రమంగానే వున్నయన్నట్లు తలాడించాడు. మా ఇద్దరిలోనూ కాస్త ధైర్యం, కాస్త సంతోషం, కాస్త బెరుకు.... కలగా పులగంగా కలిగినై.

''ఈ పని మన చేతుల్లోది కాదుగా... మా ... గారు చెయ్యాలి'' కాగితాల్లోకి చూస్తూ అన్నాడు వెంకట్రావ్.

''అదీ... ఆయన్తో నువ్వు చెప్తావని...'' అల్లోక్తిగా అన్నాను.

''నిజం చెప్పమంటావా''

''చెప్తావనే నీ దగ్గరికి వచ్చాను''

''అయితే ఈ కాగితాలు తీసుకుని నేరుగా ఆయన్నే కలవండి. నేను వస్తేనే మీకు పని అవుతుంది.... అర్థం చేసుకోండి''అన్నాడు.

''అలాంటివన్నీ అర్థం చేసుకునే తెలివి తేటలు నాకు లేవు వెంకట్రావ్. ఒక వేళ ఈ పని పూర్తి కావటానికి లంచం ఏదయినా ఇవ్వాల్సుంటుందా? అయితే ఎంత వుండవచ్చు?''అడిగాను సూటిగా.

అలా మాట్లాడతాననుకోలేదు కాబోలు, వెంకట్రావ్ కాస్తంత తడబడినా తమాయించుకున్నాడు.

''ఇలా అంటున్నాని వేరేగా అనుకోవద్దుగానీ, ఈ పని కావాలంటే రేటాఫ్ ఇంటరెస్ట్ కాస్త ఎక్కువగానే వుంటుంది''అన్నాడు వెంకట్రావ్.

అతడి మాటలు నాకే మాత్రం అర్థం కాలేదు.

''రేటాఫ్ ఇంటరెస్ట్ అంటున్నావేమిటి?''అడిగాను సూటిగా పెద్దగా నవ్వాడు వెంకట్రావ్.

నేనూ, మా బావమరిది ఒకరి ముఖాలు ఒకరం చూసుకున్నాం. ఇద్దర్లోనూ అయోమయం.

''పూర్వం రోజుల్లో ఇలా ఆఫీసుల్లో పనులు చేయించుకోవటానికి ఇచ్చే డబ్బుని లంచం అనే వాళ్లు. ఇప్పుడామాట ఎవరూ ఉపయోగించటం లేదు. దాని పేరు ఇప్పుడు రేటాఫ్ ఇంటరెస్ట్. మీ పని పట్ల మేము చూపే శ్రద్ధకు ప్రతిఫలంగా మీరిచ్చేదాన్ని రేటాఫ్ ఇంటరెస్ట్ అంటారు. ఒక్కో పనికి ఒక్కో రేటు. ఒక్కో మనిషికి ఒక్కోరేటు. ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక రేటు'' చెప్పడం ముగించి మా ఇద్దరి వంకా మార్చి మార్చి చూశాడు వెంకట్రావ్.

అతడు రేటాఫ్ ఇంటరెస్ట్‌కు చెప్పిన కొత్త నిర్వచనం నన్ను నిర్వీర్యుణ్ని చేసింది. నేనింకేం మాట్లాడలేక పోయాను. మొత్తం మీద ఆ రేటుకు మా బావమరిది సంసిద్ధత తెల్పడంతో సంబంధిత వ్యక్తి తన రేటు తీసుకుని ఇంటరెస్ట్ చూపాడు. అతిగాడి పని పూర్తయ్యింది. 'ఎవ్రీ ఇంటరెస్ట్ హేజిట్ ఓన్ రేట్' అనుకున్నాను మనసులో.

రోజులాగానే బ్యాంకుకు వెళ్లాను. సీట్లో కూర్చున్నాను. తరచుగా వచ్చే ధర్మరాజు ఆ రోజు వచ్చాడు. కాని ఎందుకో నాకు ఆయన కొత్తగా కనిపించాడు. నా భ్రమ అనుకున్నాను. అంతకన్నా ఆశ్చర్యంగా నన్నాయన రేటాఫ్ ఇంటరెస్ట్ గురించి అడగలేదు. ఆ విషయం నన్ను ఎక్కువ విస్మయానికి గురిచేసింది.

ధర్మరాజు పెద్ద మొత్తంలో డబ్బు తెచ్చినట్లు అనిపించింది. సంచి చేతపట్టుకుని కౌంటరులో పలికి వచ్చి నా పక్కనే కూర్చున్నాడు.

''బాగున్నారా'' అడిగాను యాంత్రికంగా. ఎందుకంటే క్రితం రోజు కూడా ధర్మరాజు కనబడ్డాడు. నిజానికి కొద్ది రోజుల వ్యవధి తర్వాత కనబడిన వాళ్లని అడిగే ప్రశ్న.

ధర్మరాజును అడగటం అసహజమే అని నా అభిప్రాయం. వీటన్నిటికంటే ఆయన ఈ రోజు నన్ను వడ్డీరేట్ల గురించి అడగక పోవటానికి కారణం నాకు అంతు పట్టటం లేదు. ఆరాటాన్ని



## హీరోయిన్ ఓరియెంటెడ్ రోల్స్ మాకొద్దు!

సాధారణంగా హీరోయిన్లు ఎవరైనా కథానాయక ప్రధానమైన పాత్రలు ధరించాలంటే ఆసక్తి చూపుతారు. కాని త్రిష, స్నేహ మాత్రం కథానాయిక ప్రధానమైన పాత్రలంటే చాలు మేం చేయం పొమ్మంటున్నారంట. పెద్ద ప్రాముఖ్యత లేకుండా, పాటల్లో విదేశాల వీధుల్లో గెంతే పాత్రలైతే సరేనంటున్నారు గానీ, కథలో తమకు మరీ ప్రాధాన్యం ఉంటే వద్దని చెప్పేస్తున్నారట. దీనికి వాళ్ళు చెప్తున్న కారణాలు చాలా ఉన్నాయి. మొదటి కారణం, తమ పాత్రకు మరీ ప్రాధాన్యం ఉంటే మామూలుగా తీసుకొనే పారితోషకానికే ఎక్కువ డేట్లు కేటాయించవలసి వస్తుంది. పైగా కథానాయికకు ప్రాధాన్యం ఉన్న పాత్ర పోషించాక ఆ సినిమా పరాజయం పొందితే వాళ్ళపై 'ఐరన్ లెగ్' అనే ముద్ర పడుతుంది. ఇక మూడో కారణం, ఒక్కసారి ఇలాంటి పాత్రలు పోషిస్తే తర్వాత ఏ పెద్ద హీరో అయినా తమను డామినేట్ చేస్తారేమోననే భయంతో వాళ్ళ ప్రక్కన నటించడానికి ఇష్టపడడు. మొత్తానికి ఇద్దరూ తెలివైన నాయికలే. నటన తమ ప్రాధాన్యం కాదని, డబ్బే ముఖ్యమని చెప్పకనే చెప్తున్నారు.

అణుచుకోలేక పోతున్నాను. ఆయన ఆ ప్రశ్న అడిగితే బాగుండనిపంచింది. కానీ ధర్మరాజు అడగకుండా డబ్బు బయటకు తీశాడు. ''మూడు లక్షలు. నా పేరు, మా ఆవిడ పేరు పెట్టి ఓ సంవత్సరానికి డిపాజిట్ చేయాలి. ఇద్దర్లో ఎవరం అయినా తీసుకునేటట్లుగా వ్రాయి. వడ్డీ మీద టాక్సు పడకుండా అదేదో కాగితం పైన సంతకం చేయించుకుంటావుగా అది కూడా తీసుకో. అట్లాగే మొదటి పేరు నాద యితే సీనియర్ సిటిజన్లకు వచ్చే అర శాతం ఎక్కువ వస్తుందిగా'' అన్నీ ఆయనే చెప్పాడుగానీ ఎప్పటిలా వడ్డీరేటు మాత్రం అడగనే లేదు. అదీ నాకు విచిత్రంగా తోచింది.

అటెండర్ని పిలిచి ధర్మరాజు నాకు ఇచ్చిన డబ్బుని అందించి క్యాషియర్‌కు ఇవ్వమని చెప్పాను. కావలసిన కాగితాలు వ్రాస్తూ కూర్చు న్నాను.

''డబ్బు లోపలికి పంపేవు కదా..ఓ అయిదు నిమిషాలు అలా మీ క్యాంటిన్‌కి వెళ్లి కాఫీ తాగి వద్దాం పద'' చనువుగా అన్నాడు ధర్మరాజు కుర్చీలోంచి లేస్తూ.

''ఎందుకండీ. ఇక్కడికే తెప్పిద్దాం కూర్చోండి'' అన్నాను.

''కాదు... నీతో కొంచెం మాట్లాడాలి''


కాదన్లేక పోయాను. ఎప్పటిలా లేని ధర్మ రాజు ఏం చెప్పాలనుకుంటున్నాడో వినాలని పించి క్యాంటిన్ వైపు నడిచాను. నా పక్కనే ధర్మ రాజు.


అప్పుడైనా రేటాఫ్ ఇంటరెస్ట్ ఎంత అని అడుగుతాడేమోనని ఆశ పడ్డాను. నా ఆశ అడియాసే అయింది. ఇద్దరం క్యాంటిన్లో ఓ మూలగా కూర్చున్నాం రెండు కాఫీలకి ఆర్డరిచ్చాన్నేను.

''చెప్పండి'' అన్నాను ఆయన్ని తొందర పెడ్తూ. వినాలన్న నా తొందరని ఆపుకోకుండా వున్నాను.

''మా అమ్మాయి, అబ్బాయి... ఇద్దరూ అమె రికాలో వున్నారని తెలుసుగా. ఈ మూడు లక్షలు మా అబ్బాయి పంపినవే వాడికి ఓ నాలుగు నెలల క్రితం కొడుకు పుట్టాడు. కోడలు కూడా ఉద్యోగం చేస్తుందిగా. పిల్లవాడ్ని ఎక్కడికో పంపటం వాళ్లకి ఇష్టంగా లేదట. అందుకని నన్నూ వాళ్ల అమ్మని అమెరికా రమ్మంటాడు. ఇంటి దగ్గర పిల్లవాడ్ని కని పెట్టుకుని వుండమం టాడు. మాకు రాను పోను వీసాలు గట్రా అన్నీ వాడే ఏర్పాటు చేస్తాను మీకేం ఇబ్బంది కాకుండా చూసుకుంటాను. రమ్మంటాడు...'' కాఫీ తాగేం దుకు కాస్త ఆగాడు.

''వెళ్లిరండి. అమెరికా చూసి వచ్చినట్లు వుంటుంది. మనవడ్నీ చూసినట్లు వుంటుంది. అసలుకంటే వడ్డీ ముద్దు కదా'' అన్నాను.





## సల్మాన్ - అజయ్‌ల స్నేహం

'మన శత్రువుకి శత్రువు మనకు మిత్రుడవుతాడు' అన్న సూత్రం ప్రస్తుతం సల్మాన్ ఖాన్, అజయ్ దేవగన్‌ల మధ్య బాగా పనిచేస్తున్నట్టుంది. సల్మాన్ ఖాన్‌కు ప్రస్తుతం ఉన్న ఒకే ఒక్క శత్రువు షారుక్ ఖాన్. షారుక్ ఖాన్‌కు ఉన్న మరో శత్రువు అజయ్ దేవగన్. సల్మాన్ - షారుక్ లాగా అజయ్ - షారుక్‌లకు ఎప్పుడూ పెద్ద దెబ్బలాట జరగకపోయినా అజయ్ దేవగన్ ఎందుకో ఎప్పుడూ షారుక్‌ని దూరం పెడుతూనే వచ్చాడు. ఇప్పుడు సల్మాన్ ఖాన్, అజయ్ దేవగన్‌లు 'లండన్ డ్రీమ్స్' అనే చిత్రంలో కలిసి నటిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్‌లో వీరి ద్దరూ చిరకాల స్నేహితుల్లా వ్యవహరిస్తున్నారట. వీరి స్నేహాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారు చుట్టు ప్రక్కల వాళ్ళు. ఎందుకంటే, చాలా కాలం క్రితం 'హమ్ దిల్ దే చుకే సనమ్'లో వీరిద్దరూ కలిసి నటించినప్పుడే వీరిద్దరికీ అస్సలు పడలేదు. ఆ సినిమాలో ఐశ్వర్యారాయ్ ధరించిన హీరోయిన్ పాత్ర చివరకు అజయ్ దేవగన్‌ను పెళ్ళాడుతుంది. అది నచ్చని సల్మాన్ ఐశ్వర్యా పాత్ర తననే పెళ్ళి చేసుకునేలా కథ మార్చమన్నాడట. అజయ్ దాన్ని వ్యతిరేకించాడట. అప్పట్నించీ వీళ్ళిద్దరి మధ్య మాటల్లేవు. అందుకే ఇప్పుడు హఠాత్తుగా పుట్టుకొచ్చిన ఆప్యాయతలు అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నాయి.

''''అదీ చెప్తాస్తున్నా. మేం కాదంటే కాదన్నాం. ఇక్కడి స్థలాలు, పొలాలు, వుండే ఇల్లు, ఇక్కడి బంధువులు.....వీటి మధ్యనే అల వాటు పడ్డాం. అంత దూరం వచ్చి ఒంటరిగా వుండేకేం అని చెప్పాను.... చివరికి వాడేం అన్నాడో తెల్సా అలా నేను, వాళ్ల అమ్మ అమెరికా వెళ్లి ఆరు నెలలు వుండి వాడి కొడుకుని కని పెట్టుకుని వుంటే వెనక్కి వచ్చి మళ్లా ఒకటి రెండు నెలల్లో అమెరికా వెళ్లచ్చుట. మళ్లీ ఓ ఆరు నెలలు వుండచ్చుట. ఆ సంవత్సరానిగ్గానూ మా ఇద్దరికీ వాడు చెరి ఒక లక్షా ఇస్తానన్నాడు'' అప్ప టికే ఆయన కళ్లల్లో నీటి సుడులు. ఆయన మాట లకు నేను చలించి పోయాను.

''అవునా!'' అన్నాను అప్రయత్నంగా.

''అవునయ్యా... ముమ్మాటికి నిజం. దీన్ని రేటాఫ్ ఇంటరెస్ట్ అంటారట. మేం వాళ్ల పట్ల కన పరిచే శ్రద్ధకు వాళ్లిచ్చే రేటుటయ్యా'' దుఃఖాన్ని ఆపుకోలేక పోయాడు ధర్మరాజు.

నిశ్చేష్టుడ్నయ్యాను. ఈ మాటని ఇంత దారుణమైన అర్థంలో వాడుతున్నారనే నిజాన్ని జీర్ణించుకోలేకపోయాను. ''అప్పుడు నేను ఏమ న్నానో తెల్సా'' ఆయనే అడిగాడు.

''ఏమిటన్నట్లు కళ్లెగరేశాను''

''చెరొక లక్షా కాదు, చెరొక లక్షన్నరా ఇవ్వాలన్నాను. అదీ ముందుగానే పంపాల న్నాను. పంపక చస్తాడా అనీ అనంగానే పంపేడు. ఆ డబ్బే తీసుకువచ్చి ఇప్పుడు మీ బ్యాంకులో వేస్తుంది'' కళ్లు తుడుచుకుంటూ చెప్పేడు ధర్మరాజు.

''అయితే అమెరికా వెళ్తున్నారన్నమాట'' అ న్నాను వాతావరణాన్ని తేలిక పర్చాలని.

''ఎవరూ! నేనా! భలే వాడివే... నేనెందుకు వెళ్తాను అమెరికా. ఇవ్వాళ రాత్రి మా అబ్బాయికి వాళ్ల అమ్మచేత ఫోను చేయిస్తా''

''ఏమని!''

''ఏమనా... మే ఎక్కడికీ రాముురా... నిన్ను మూడు లక్షలు అడిగింది నిన్ను కన్నందుకురా. ఆ తర్వాత నిన్ను పెంచినందుకు, పెళ్లి చేసి నందుకు, చదివించినందుకు, అమెరికా పంపి నందుకు.... ఇలా అన్నింటికీ తలా ఒక రేటాఫ్ ఇంటరెస్ట్ వుంటుందిరా.... ఇవన్నీ నువ్వు పంపటం పూర్తయితే అసలు పూర్తయినట్టు. ఆ తర్వాత అసలు కంటె వడ్డీ ముద్దనే విషయానికి సపరేటుగా రేటు కట్టి ఆ రేటాఫ్ ఇంటరెస్ట్ ఎంతో చెప్తాం... అని చెప్పిస్తా ధర్మరాజు పేరుకు తగ్గ మనిషి అనిపించాడు నాకు.

*